క్లుప్తంగా

తాళ్లపల్లిగూడలో సహస్ర దీపాలంకరణ



సహస్ర దీపాలంకరణలో పాల్గొన్న భక్తులు

మంచాల: మంచాల మండల పరిధిలోని తాళ్ల పల్లిగూడలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం శ్రీభవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివపార్వతులకు అభిషేకాలు, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. భక్తి పాటలు, భజన కార్యక్రమాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ భిక్ష పతి, భక్తులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

సీఐ వెంకటేశ్వర్లు



ఆమనగల్లు: ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని ఆమ నగల్లు సీఐ వెంకటేశ్వ ర్లు కోరారు. ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలో పటిష్ట బం దోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆమనగల్లు పోలీసు సర్కిల్ కార్యలయంలో మంగళవారం సీఐ మాట్లాడుతూ.. సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలను గుర్తించామని, ఆయా పోలింగ్ కేం ద్రాల వద్ద అదనపు బలగాలను ఉంచుతామని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించినట్లు తెలిపారు. నిర్భ యంగా ఓటువేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు, మద్యం పంపిణీ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు సీఐ తెలిపారు.

స్వేచ్ఛగా ఓటేయండి

ఎస్‌హెచ్‌ఓ శివప్రసాద్

కడ్తాల్: ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓ శివప్రసాద్ అన్నారు. అసెంబ్లీ ఎన్ని కల నేపథ్యంలో మిలటరీ, పోలీసు బలగాలతో కలిసి మంగళవారం మండల పరిధిలోని రావి చేడ్, కొండ్రిగానిబోడ్‌తండా, పెద్దారెడ్డి చెరువు తండాలో కవాతు నిర్వహించారు. ఈ సంద ర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. 30న పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉం టుందని అన్నారు. ఎలాంటి గొడవలు జరిగినా, ఎవరైన మద్యం, డబ్బులు పంపిణీ చేసినా నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, మిలటరీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో..

నిందితుడికి ఐదేళ్ల జైలు

యాచారం: పొలం విషయంలో హత్యాయత్నా నికి పాల్పడిన నిందితుడికి మంగళవారం ఇబ్ర హీంపట్నం కోర్టు న్యాయమూర్తి.. ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధించారు. సీఐ సైదయ్య తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడలో గౌర జం గయ్య, ఆర్ల శ్రీశైలం పక్కపక్క వ్యవసాయ భూమి గల రైతులు. పొలం విషయంలో తరుచూ ఇద్దరి మధ్యన ఘర్షణ జరుగుతుండే ది. 2020 ఏడాదిలో పొలం విషయమై గౌర జంగయ్యపై ఆర్ల శ్రీశైలం హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గౌర జంగయ్య ఫిర్యాదు మేరకు యాచారం పోలీసులు కేసు నమోదు చేసి.. పూర్తి వివరాలు సేకరించి కోర్టుకు అందజే శారు. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయమూర్తి ఆర్ల శ్రీశైలంకు జైలుశిక్ష, జరి మానా విధించినట్లు సీఐ తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మహిళా నేతలు

మీర్‌పేట: బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మీర్‌పేట కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్దా పవన్‌కుమార్‌తో కలిసి మహిళలు మంగళ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో, నియోజకవర్గంలో మం త్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించి ఓటు అభ్యర్థించారు.

166 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు: తహసీల్దార్

అబ్దుల్లాపూర్‌మెట్: ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండ లంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ రవీందర్ దత్తు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయదా జాబితా–2023 ప్రకారం గతంలో 139 పోలిం గ్ స్టేషన్లు ఉండగా... ఇప్పుడు కొత్తగా 27 అదనపు పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 166 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల పరిధిలో మొత్తం 1,67,452 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారిలో పురు షులు 85,101 మంది, మహిళా ఓటర్లు 82,320, థర్డ్ జెండర్ 31 మంది ఉన్నా రన్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి చూసి ఓటేయండి

- బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం అభ్యర్థి కిషన్‌రెడ్డి
- పలు గ్రామాల్లో ఆ పార్టీ నేతల ముమ్మర ప్రచారం



ఇబ్రహీంపట్నం: ప్రచార రథంపై మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తనను గెలిపి స్తాయని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళ వారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.3వేల కోట్లతో నియో జకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబా టులో ఉండి సేవ చేస్తున్నట్లు తెలిపారు. కారు గు ర్తుకు ఓటువేసి మరోమారు ఆశీర్వదించాలని ఓట ర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో మంగళ వారం బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వ హించారు. కౌన్సిలర్లు.. సుజాత, సుధాకర్, పద్మ, బాల్‌రాజ్, భర్తకి జగన్, శ్వేతతో పాటు పార్టీ శ్రేణులు రవీందర్, భాస్కర్, అబేద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

యాచారం మండలంలో..

యాచారం: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోమారు తనను ఆశీర్వదిస్తే రాష్ట్రంలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొ న్నారు. యాచారంలో మంగళవారం ఆయన భారీ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ముగిం చారు. ర్యాలీలో ఆయన మాట్లాడుతూ... మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని.. రూ.3వేల కోట్లకు పైగా నిధులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రాజకీయా లకు అతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. నేను చేసిన అభివృ ద్ధి, సంక్షేమాన్ని గుర్తించి మరోమారు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారానికి ముందు అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాషా, బీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మర ప్రచారం..

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి, నక్క ర్తమేడిపల్లి, గునుగల్, మల్కీజ్‌గూడ, మాల్ తది తర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారుగుర్తుకు ఓటేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నందివనపర్తిలో బీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సర్పం చ్ ఉదయశ్రీ, ఎంపీటీసీ రజితనాయక్, మాజీ సర్పంచ్‌రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపటేల్‌గూడలో..

ఇబ్రహీంపట్నం రూరల్: రాష్ట్ర, నియోజకవర్గ అభి వృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని బీఆర్ ఎస్ ఇబ్రహీంపట్నం అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఆదిబట్ల మున్సి పాలిటిలోని ఎంపీపటేల్‌గూడలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఎంపీపటేల్‌గూడలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిం చి గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రవీం దర్‌గౌడ్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్య దర్శి శ్రీకాంత్, నాయకులు జంగయ్య, కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమలుకాని హామీలిస్తున్నారు..

తుర్కయంజాల్: అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొన సాగాలి అంటే 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేయాలని ఇబ్రహీంపట్నం బీఆ ర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం మున్సిపాలిటీలోని కమ్మగూడలో రోడ్‌షో నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ.. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలనే అత్యాశతో కాంగ్రెస్ పార్టీ అమ లుకాని హామీలను గుప్పిస్తోందని.. వారి మాట లను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజ కర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే ఇబ్రహీంపట్నాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్, కౌన్సిలర్ కవిత, కోఆప్షన్ సభ్యురాలు మరియమ్మ, చిన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేటలో..

అబ్దుల్లాపూర్‌మెట్: ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్య ర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయనకు మద్దతుగా పెద్దఅంబర్‌పేట మున్సిపాలి టీలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు దండెం రాం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి మం చిరెడ్డితోనే సాధ్యమన్నారు. కారుగుర్తుకు ఓటే యాలని ఓటర్లను కోరారు.

ప్రతి ఎకరాకు సాగునీరు

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు మంచి స్పందన
- తెలంగాణ ఇచ్చింది, సమస్యలు తీర్చేది మేమే
- 'సాక్షి'తో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు: రాష్ట్రంలో ప్రజల కష్టాలను గుర్తిం చిన కాంగ్రెస్ పార్టీ.. వారి సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ గ్యారంటీలకు తోడు కల్వకుర్తి ప్రజలకు తాను ఏడో గ్యారెంటీగా.. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజల సమస్యలను తీర్చేది కాంగ్రెస్ పార్టేనని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రె స్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని.. అధికా రంలోకి రావడం ఖాయమని తేల్చిచెప్పిన కసిరెడ్డి నారాయణరెడ్డితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ మీకోసం..

ప్రశ్న: ప్రచారం ఎలా కొనసాగుతోంది?

జవాబు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాం. గత కొన్నిరోజులుగా ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారంలో పాల్గొన్నాను. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.

ప్రశ్న: మీ కుటుంబ, రాజకీయ నేపథ్యం ఏమిటి?

జవాబు: నా తండ్రి పేరు దుర్గారెడ్డి, తల్లి పేరు కిష్టమ్మ. భార్యపేరు మాధవిరెడ్డి, నాకు ఇద్దరు కుమారులు. మాది సాధారణ రైతు కుటుంబం. కష్టపడి వివిధ విద్యాసంస్థలు స్థాపించాను. ప్రజా సేవ చేసేందుకే 2014 ఏడాదిలో రాజకీయాల్లోకి వచ్చాను. ఆ ఎన్నిక(అసెంబ్లీ)ల్లో కల్వకుర్తి నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి చెందినప్పటికీ.. ఘననీయమైన ఓట్లు సాధిం చాను. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి స్థానిక సం స్థల ఎమ్మెల్సీగా(2017) ఎన్నికయ్యాను. సీఎం కేసీఆర్ రెండోసారి ఎమ్మెల్సీ(స్థానిక సంస్థల)గా అవకాశమిచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను. అయితే ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ సొంత నియోజ కవర్గానికి ఏమీ చేయలేకపోయాననే బాధ ఉండే ది. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికే కాం గ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను.

ప్రశ్న: కల్వకుర్తి ప్రజలకు మీరిచ్చే హామీలేంటి?

జవాబు: ఇప్పటికే అధిష్టానం ఆరు గ్యారెంటీలను ప్రకటించింది.ఆ 'ఆరు'కు తోడుగా నేను ఏడో గ్యారంటీని ప్రకటిస్తున్నాను. కేఎల్ఐ పథకం, డీ–82 కాలువ పనులు పూర్తిచేసి ఆమనగల్లు, మాడ్గుల మండలాల రైతులకు సాగునీరు అంది స్తాను. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా అన్ని గ్రామాలకు తాగు, సాగు నీరు అందేలా చూస్తాను. అలాగే నియోజకవర్గం లో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. అలాగే ఆమనగల్లులోని ప్రభుత్వాస్పత్రి స్థాయి పెంచి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాను. కల్వకుర్తి కేంద్రంగా ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తా. ఆమనగల్లులో ప్రభుత్వ సమీకృ త మార్కెట్ భవన నిర్మాణం చేయిస్తా.

ప్రశ్న: నియోజకవర్గంలో మీరు గుర్తించిన సమస్యలు ఏమిటి?

జవాబు: అనేక సమస్యలున్నాయి. వ్యవసాయ రంగానికి సాగునీరు అందక రైతులు ఇబ్బం దులు పడుతున్నారు. స్థానికంగా ప్రభుత్వ జూని యర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు లేకపోవడం తో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవు తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వసతులు లేవు. స్థానికంగా పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవు. నేను ఎన్నికై న వెంటనే సమస్యలు పరిష్కరిస్తాను.

ప్రశ్న: ప్రజలకు మీరిచ్చే సందేశం?

జవాబు: ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాను. నిస్వార్థంగా పనిచేస్తున్నా. ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ప్రజలు ఆశించిన రీతిలో పనిచేయలే కపోయాను. అందుకే అన్నీ ఆలోచించి బీఆర్ ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా పోటీచే స్తున్నాను. నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు అందుబాటులో ఉంటా. హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నాను.

పూలే సేవలు చిరస్మరణీయం

- పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కడ్తాల్: జ్యోతిబాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం కడ్తాల్‌లో బీసీ సంక్షేమ సంఘం, యువజన సంఘాల ఐక్యవే దిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతీబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఉన్న పూలే చిత్ర పటానికి.. శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు, వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. అణగారినవర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. కులవివక్ష, సామాజిక అసమానతలపై పోరాడిన మహనీయుడు పూలే అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిప్పల వెంక టేశ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్, ఉప సర్పంచ్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, నాయకులు.. చందోజీ, వేణుగోపాల్, బీక్యానాయక్, అనిల్, చంద్రశేఖర్, భగీరథ్, భిక్షప తి, రాంచందర్, మహేశ్ తదితరులు ఉన్నారు.

145 కేసులు నమోదు

ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్



ఆమనగల్లు: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుం చి ఈనెల 27వ తేదీ వరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో మొత్తం 143 కేసులు నమోదు చేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యా నాద్ చౌహాన్ తెలిపారు. పట్టణంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం సీఐ విలేకరులతో మాట్లాడారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆమ నగల్లు ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలల్లో విస్తృతంగా దాడులు, వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పంపించామన్నారు. ఇప్పటివరకు నాలుగు మండలాలల్లో 143 కేసులు నమోదు చేశా మని.. ఇందులో ఆమనగల్లు మండలం–27, మాడ్గుల–32, కడ్తాల–60, తలకొండపల్లిలో 24 కేసులు నమోదు చేశామని వివరించారు. ఒక కారు, నాలుగు బైక్‌లు సీజ్ చేశామని తెలిపారు. రూ.3.66 లక్షల విలువైన మద్యం, రూ.9.10 లక్షల విలువైన కల్లు, సారాయి పట్టుకోవడం జరిగిందని చెప్పారు. రూ.69.50 లక్షల విలువైన బెల్లంపాకం ధ్వంసం చేశామన్నారు. 11 మందిని బైండోవర్ చేయడం జరిగిందని చెప్పారు. ఎన్నికల నియమావళిని ఉల్లఘించి మద్యం విక్రయాలు జరపరాదన్నారు. ఈ నిబంధనలను తూచాతప్పకుండా పాటిం చాలన్నారు. రాజకీయ నాయకులు, నేతలు సిబ్బం దికి సహకరించాలని కోరారు. ఈసీ ఆదేశాల మేరకు 30వ తేదీ వరకు మద్యం షాపులు మూసివే యడం జరుగుతుందని చెప్పారు. ఎక్కడైనా మద్యం విక్రయాలు, పంపిణీ జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాని సీఐ కోరారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

- బీజేపీ కల్వకుర్తి అభ్యర్థి ఆచారి



ప్రచారంలో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీజేపీ అభ్యర్థి ఆచారి అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఆచారి మాట్లాడుతూ.. ఐదుసార్లు కల్వకుర్తి నుంచి పోటీచేసి ఓడిపోయిన ప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు. తాను పద వుల కోసం పార్టీలు మారే రకం కాదని.. ఒకే పార్టీ లో ఉంటూ ఆరవసారి పోటీ చేస్తున్నానని ఈసారి ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు హరిప్రసాద్, రాంపాల్‌నాయక్, దుర్గయ్య, శ్రీకాంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారం

- మూగబోయిన మైక్‌లు
- వ్యూహ రచనలో ముఖ్య నేతలు

ఇబ్రహీంపట్నం: మంగళవారం సాయంత్రం 5 గం టలతో రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసింది. నియోజకవర్గంలో అప్పటిదాకా సైలెంట్‌గా ఉన్న ప్రచారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం జోరందుకుంది. సుమారు 17 రోజుల పాటు బీఆ ర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, డీఎస్పీ, బీఎస్పీ అభ్యర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రముఖుల బహిరంగసభలు, రోడ్‌షోలు, పార్టీ శ్రేణుల ఇంటిం టి ప్రచారంతో నియోజకవర్గంలో సందడి వాతావ రణం కనిపించింది. ప్రచారంలో భాగంగా బీఆర్ ఎస్ తరుపున సీఎం కేసీఆర్, కాంగ్రెస్ తరుపున సినీ నటి విజయశాంతి, బీజేపీ తరుపున అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, సీపీఎం తరు పున త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్, జాతీయ నాయకులు బీవీ రాఘవులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కళాకారుల ఆటపాటలు, ధూంధాం కార్యక్రమాలతో పట్టణాలు, పల్లెలు దద్దరిల్లాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచార రంగంలో ముందు వరుసలో దూసుకుపోయాయి.

వ్యూహరచనలో నేతలు...

ఎన్నికల ప్రచారం ముగిసింది.. పోలింగ్‌కు కేవలం మరోరోజు మాత్రమే మిగిలివుంది. దీంతో గెలుపు కోసం వ్యూహ రచనల్లో ఆయా పార్టీల ముఖ్యనే తలు మునిగిపోయారు. ఓటర్లను ప్రలోభపెట్టే పనుల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికల ప్రత్యేక సిబ్బంది, పోలీసులు ఎంత పకడ్బందీగా నిఘా పెట్టినా.. వారి కన్నుకప్పి ఓటర్లకు తాయిలాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆయా పార్టీల నేతలు, అనుచరగణం, బూత్ స్థాయి కార్యకర్తలతో ఓటర్ల మనోగతం తెలుసుకుంటున్నారు. పోలింగ్‌కు మిగిలిన అతి తక్కువ సమయంలో ఎలాగైనా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తులు, జిత్తులు వేస్తున్నారు. ఓటర్లు మాత్రం గుంబనంగా ఉంటూ ఎవరికి ఓటు వేస్తామనే విషయాన్ని బహి ర్గతం చేయడంలేదు. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే ఎన్నికల ఫలితాలు వచ్చేంతవరకు ఆగాల్సిందే.

నేడు పోలింగ్ సామగ్రి పంపిణీ

- సీవీఆర్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి

ఇబ్రహీంపట్నం: గురువారం జరిగే శాసనసభ ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళ్‌పల్లి, పోచారం సమీపంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉదయం 9గంటల నుంచి ఎన్నికల సామగ్రిని సిబ్బందికి పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట ్నం నియోజకవర్గంలో 3,27,583 మంది ఓటర్లుం డగా 343 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 1512 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ఈవీఎం, వీవీప్యాడ్, బ్యాలెట్ బుక్స్, సిరా తదితర ఎన్నికల సామగ్రిని పంపిణీకి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్‌బూత్‌లకు బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆయా ఎన్నికల సిబ్బంది చేరుకోనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలుగకుం డా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి చెప్పారు. గురువారం పోలింగ్ పూర్తికా గానే ఈవీఎంలను ఇక్కడే భద్రపరచి.. డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

మీ బిడ్డకు అవకాశం ఇవ్వండి

- బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు

మహేశ్వరం: బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన మహేశ్వరంలో కాషాయ జెం డా ఎగరడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలు అమ్ముకునే కుటుంబం నుం చి వచ్చిన బీసీ బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. మన్సాన్‌పల్లి, సర్దార్‌నగర్, మం ఖాల్ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్‌ను స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎం ఐఎం కార్యకర్తలకు మంత్రి సబితారెడ్డి ఇచ్చార న్నారు. మహేశ్వరాన్ని మరో పాతబస్తీగా మార్చేం దుకు మంత్రి చేస్తున్నారన్నారు. దళితబంధు అర్హు లకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు, మంత్రి అనుచరులకే ఇచ్చారన్నారు. బం గారు తెలంగాణ చేస్తానన్న సీఎం కేసీఆర్ ఆత్మహ త్యల తెలంగాణగా మార్చారన్నారు. కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు పాపయ్యగౌడ్, జంగయ్యయా దవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి నాయకులు దేవేందర్‌రెడ్డి, యాదీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మైసిగండి జాతర



కడ్తాల్: పూజలో పాల్గొన్న భక్తులు

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ జాతరలో భాగంగా మంగళవారం (2వ రోజు) అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చన, హోమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ శిరోలీ, ఈఓ స్నేహలత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

- కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- చివరిరోజు ముమ్మరంగా ప్రచారం



మాడ్గుల: ప్రచార సభలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యా యం జరుగుతుందని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడ్గుల మండ లంలోని గిరికొత్తపల్లి, ఇర్విన్, అప్పారెడ్డిపల్లి తది తర గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుత.. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని.. మరోసారి గెలిస్తే రా ష్ట్రాన్నే అమ్మేస్తుందని విమర్శించారు. హస్తం గుర్తు కు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పద్మారెడ్డి, మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కల్వకుర్తి తాలూక అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ వేంకటే శ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ జగన్‌గౌడ్, అడ్వకేట్ సాయికుమార్ రెడ్డి, కృష్ణయ్య, గోపాల్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు భంగపాటు తప్పదు..

తలకొండపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు మేలు జరుగుతుందని కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి భార్య మాధవిరెడ్డి అన్నారు. మంగళవారం మం డల పరిధిలోని చీపునుంతలలో ఆమె కసిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మాయమా టలు చెప్పి మరోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న బీఆర్ఎస్‌కు భంగపాటు తప్పదన్నారు. హస్తం గుర్తుకు ఓటువేసి కసిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మహేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చెన్నకేశ వులు, సర్పంచ్ రఘుపతి, సుధాకర్‌రెడ్డి, నర్సింహ, కృష్ణయ్య, యాదయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మాధవిరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పలు కాలనీల్లో మంగళ వారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరుగ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అలాగే ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు జంగయ్య, కేశవులు, మహేశ్, శివలింగం, ఖాదర్‌ఖాద్రి, శ్రీశైలం, కృష్ణనాయక్, మల్లయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, అలీం, నాసర్ ఫరీద్ తదిత రులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో ఇంటింటి ప్రచారం..

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లోనే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా మంగళవారం మండల కేంద్రంతో పాటు పలు తం డాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. డీసీసీ అధి కార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మా నాయక్, భాస్కర్‌రెడ్డి, చందోజీ, యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, మాజీ సర్పంచ్ వేనుగోపాల్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పట్టణ అధ్య క్షుడు రాంచందర్‌నాయక్, సేవాదళ్ మండల అధ్య క్షుడు లక్ష్మయ్య, నాయకులు ఉన్నారు.

కడ్తాల్‌లో మధవిరెడ్డి ప్రచారం..

కడ్తాల్: కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయ ణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కసిరెడ్డి మాధవిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం కడ్తాల్‌లో ఆమె ఇం టింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటువేసి కసిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు రాజేందర్‌గౌడ్, జహంగీర్‌బాబా, జహంగీర్‌అలీ, నరేశ్, అజ్గర్‌అలీ, ప్రభులింగం, భిక్షపతి, భరత్, చిన్న, ప్రవీన్, చందోజీ తదితరులు ఉన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.